785) తోడి

ప॥ దృష్టితాకు మాఅయ్యకు తెరవేయరే। దృష్టించెదరెవరైనా దరిచేరనీయకురే॥

చ॥ చప్పుడు సేయుటకవసరము కాదనరే। అప్పుడు మజ్జనము ఆడునని తెలుపరే।
కప్పురంపు సురతుల కొలిచెదరనరే। అప్పుడు సతుల తోనూ ఆరగించినాడనరే॥

చ॥ దంతపు చవికెలో ఏకాంతమాడేననరే। అంతరంగమున నృత్యము ఆడెదరని తెలుపరే।

***********************************************************************************************



***********************************************************************************************

దొంతి పూలతోటలోన తమిగూడి యున్నాడనరే। చెంత కేళాకూళి లోన చిత్తగించి యున్నాడనరే॥

చ॥ పట్టంపు రాణియు తాను పవ్వళించియున్నాడనరే। రట్టుసేయనిందెవరైనా రానీయకురే।
పట్టపు అలమేలుమంగపతి శ్రీవేంకటేశ్వరుడు। సృష్టిలోకకర్త గాన సేవించి పొమ్మనరే॥